- సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలి
- ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలి
- సమగ్ర సర్వేలో ఎన్యూమరేటర్లే కీలకం
- సందేహాలుంటే కలెక్టర్లతో మాట్లాడాలి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- కలెక్టర్లతో సర్వేపై సమీక్ష



## వివరించి.. వివరాలు సేకరించాలి


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 10 నవంబర్ 2024 | ■ 10 పేజీలు




# కొనలేం తినలేం




60

- ఇటీవల కురిసిన వర్షాలతో దెబ్బన్న పంటలు
- పంటలపై పెరుగుతున్న చలి ప్రభావం..
- పంట దెబ్బతినడంతో తగ్గిన దిగుబడి
- కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కొనుగోళ్లు
- వ్యాపారులకు ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీల మోత
- సామాన్యులపై పడుతున్న ట్యాక్సీల భారం
- ఏ కూరగాయైనా కిలో రూ.60 పైమాటే
- కిలో రూ.80నుంచి 90కి చేరిన పచ్చిమిర్చి
- మార్కెట్లో ఉల్లి లొల్లి చేస్తోంది..
- కిలో ధర రూ.80కి చేరింది..

## భగ్గుమంటున్న కూరగాయల ధరలు

మార్కెట్‌లో కూరగాయాల ధరలు భగ్గుమంటున్నాయి. సాగు విస్తీర్ణం తక్కువగా ఉండడం, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఏది కొందామన్నా వామ్మో ఇంత రేటా.. అని కంగుతినాల్సి వస్తోంది. 'ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు'.. అన్నట్టు ఉంది సామాన్యుల పరిస్థితి.. పచ్చి మిర్చి ముట్టుకుంటే ఘాటెక్కుతోంది.. ఉల్లీ లొల్లి మళ్లీ మొదలైంది.. టమాటా సైతం తగ్గేదే లే అంటూ ఒక్కసారిగా ఆకాశంలో ఎక్కి కూర్చున్నాయి.. మేమేం తక్కువా అన్నట్లు అన్ని కూరగాయల ధరలు వాటి వెంటే కొండెక్కి కూర్చున్నాయి.. నెల రోజుల క్రితం ఉన్న ధరలతో పోల్చుకుంటే ప్రస్తుతం డబుల్ అవడంతో సామాన్య ప్రజలు వామ్మో అంటున్నారు.. మార్కెట్‌కు ఐదు వందల నోటుతో వెళితే... సగం బస్తా కూడా నిండడం లేదని ప్రజలు వాపోతున్నారు. మిర్చి ధర మార్కెట్‌లో రూ.90, బిర్నిస్ ధర రూ.100కు పెరిగింది. కాకర రూ.70కి చేరింది. టమాట రూ.40నుంచి 50 మధ్యలో ఉంది. ఉల్లి ధర సైతం రూ.60 పలుకుతుంది. ప్రతీ వస్తువు ధర పెరిగి ప్రజలు కొనలేని పరిస్థితి ఏర్పడింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతినడంతోనే ఈ పరిస్థితికి కారణమని తెలుస్తోంది.


8లో




### ఇంటింటి సర్వేకు సహకరించాలి

- పకడ్బందీగా సర్వే చేపట్టాలి
- సమగ్ర సర్వే ఆధారంగానే అర్హులకు సంక్షేమ పథకాలు..
- సర్వేలో ఎన్యూమరేటర్లే కీలకం
- సర్వేకు ప్రజలు సహకరించాలి
- నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్



### ఎమ్మెల్యే వినోద్ భద్రతపై పోలీసుల ఫోకస్

- మావోయిస్టుల హెచ్చరికలతో అప్రమత్తమైన స్పెషల్ ఫోర్స్..
- వ్యక్తిగత భద్రత పెంపు..
- బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు సీసీ కెమెరాల ఏర్పాట్లపై ఏసీపీ పరిశీలన
- 10 సీసీ కెమెరాల ఏర్పాటు
- పోలీసు భద్రత మధ్య ఎమ్మెల్యే



### అట్టహాసంగా రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు

- పాల్గొన్న 360 మంది క్రీడాకారులు
- 40మంది టీం మేనేజర్లు, కోచ్‌లు హాజరు
- పోటీలను ప్రారంభించిన బెల్లంపల్లి ఏసీపీ

## సింగరేణి పరిరక్షణకు పోరాటాలు




తెలంగాణకే తలమానికమైన సింగరేణి పరిరక్షణకు సమరశీల పోరాటాలు చేస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో సీపీఎం పార్టీ మూడవ మహాసభల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగ పరిశ్రమలు లేకుండా చేయాలని మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా ఆదాని, అంబానీలకు బొగ్గు బ్లాకులను కట్ట బెట్టేందుకు చూస్తుందన్నారు. సింగరేణిలో రానున్న రోజుల్లో భూగర్భ గనులు మూత పడనున్నాయని ఆయన అన్నారు.



### రిమ్స్ ఆస్పత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

రిమ్స్ ఆస్పత్రిని శనివారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ ప్రాంతాల నుండి వస్తున్న రోగులకు అందుతున్న వైద్యం తీరును తెలుసుకుని ఆస్పత్రినిలోని వార్డులను సందర్శించారు.



# ఎమ్మెల్యే వినోద్ భద్రతపై పోలీసుల ఫోకస్

**మావోయిస్టుల హెచ్చరికలతో కలకలం**
**వ్యక్తిగత భద్రత పెంపు..**
**బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు**
**సీసీ కెమెరాల ఏర్పాట్లపై ఏసీపీ పరిశీలన**



**బెల్లంపల్లి, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ భద్రతపై పోలీసులు ఫోకస్ పెట్టారు. మావోయిస్టు పార్టీ హెచ్చరికతో పోలీసు యంత్రాంగం ఇప్పటికే ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు మెటల్ డిటెక్టర్, అదనపు పోలీసు, ఆధునిక రక్షణ చర్యలను చేపట్టారు. అంతేకాకుండా ఎమ్మెల్యేకు వ్యక్తిగత భద్రతను కూడా రెట్టింపు చేశారు.అంతటితో ఆగకుండా క్యాంప్ ఆఫీస్‌కు సైతం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ సీసీ కెమెరాలు ఏర్పాటు పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ క్యాంప్ ఆఫీస్ కు కట్టుదిట్టమైన భద్రత చర్యలను తీసుకుంటున్నారు. అందులో భాగంగానే క్యాంప్ ఆఫీస్ చుట్టూ నిఘా నేత్రాల పటిష్టమైన భద్రతా వలయాన్ని ఏర్పాటుకు సంకల్పించారు.

**10 కెమెరాలు ఏర్పాటు..**

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ క్యాంప్ ఆఫీస్ కు 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆఫీసుకు నలువైపులా సీసీ కెమెరాలను అమర్చారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ దగ్గర ఉండి ఎక్కడెక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలో టెక్నీషియన్లకు సూచించారు. ఏసీపీ మార్గదర్శకాల మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎటు కిలోమీటర్ రేంజ్ లో సీసీ కెమెరాలు రాకపోకలను బంధిస్తాయి. అత్యంత ఆధునికమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. క్యాంప్ ఆఫీసు చుట్టూ పరిసరాలు సీసీ కెమెరా నిఘాలో ఉంటాయి. ఇకనుంచి అనుక్షణం నిఘా నేత్రాల కనుసన్నల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ క్యాంప్ ఆఫీస్ ఉంటుంది.

**భద్రతా వలయంలో ఎమ్మెల్యే..**

జిల్లాలో ఎక్కడా లేని పరిస్థితి బెల్లంపల్లి లో నెలకొంది. ప్రధానంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అనూహ్యంగా మావోయిస్టులకు టార్గెట్ అయ్యాడు. అందుకు మావోయిస్టుల హెచ్చరిక లేఖలు ఎమ్మెల్యేకు మూడు దఫాలుగా జారీ కావడం జిల్లాలో కలకలం సృష్టించాయి. దీంతో జిల్లాలో ఏ ఎమ్మెల్యేకు లేని పరిస్థితి బెల్లంపల్లి ఎమ్మెల్యేకు దాపరించింది. దీంతో ఆయనకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు అవసరం వచ్చాయి. తాను నివాసం ఉండే క్యాంప్ ఆఫీసుకు మెటల్ డిటెక్టర్ ఏర్పాటు చేయడం ఆయన కు ఏ స్థాయిలో భద్రత అవసరమొ స్పష్టం చేస్తుంది. అంతేకాకుండా వ్యక్తిగతంగా అంగరక్షల సంఖ్యను రెట్టింపు చేశారు. కంటికి రెప్పలా ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను కాపాడుకోవడం పోలీ సుల ప్రధాన విధిగా మారింది. ఎప్పటికప్పుడు భద్రత చర్య లను ముమ్మరం చేస్తున్నారు. ప్రధాన రహదారికి ఆనుకుని ఉండటంతో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు భద్రతపై మరింతగా దృష్టి కేంద్రీకరించారు. పోలీసులు తీసుకుంటున్న భద్రతా చర్యల నేపథ్యంలో మావోయిస్టుల నుంచి ఎమ్మెల్యేకు ముప్పు ఉందనే అభిప్రాయాలు బలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో పటిష్టమైన నిఘా నేత్రాల మధ్య ఉన్న క్యాంప్ ఆఫీస్ వైపు కన్నెత్తి చూడాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది.

---

## గూడెంలో రూ,1,80,000
# దేశీదారు స్వాధీనం



**ఆసిఫాబాద్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలం గూడెం గ్రామంలో రూ.1, 80,000 దేశదారును పట్టుకున్నట్లు కౌటాల సీఐ ముత్యం రమేష్ తెలిపారు. శనివారం కౌటాల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ ప్రభాకర్ కాగజ్నగర్, డీఎస్పీ రామానుజన్ ,ఆదేశాల మేరకు కౌటాల ఎస్సై మధుకర్ శనివారం దేశీ దారును, పట్టుకొని, ఆటో స్వాధీనం చేసుకున్నారు. కౌటాల మండలం తమ్ముడి హేటి గ్రామానికి చెందిన ఓడీల ప్రకాష్, చింతల మానేపల్లి మండలం గూడెం గ్రామానికి చెందిన పర్వతాలు ప్రవీణ్, గూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఆగాడి కొండయ్య కలిసి మహారాష్ట్రలో ఎన్నికల సందర్భంగా మద్యపాన నిషేధం అన్న చంద్రపూర్ జిల్లాలో విక్రయించేందుకు 20 దేశదారు కాటన్ లను కొనుగోలు చేసి గడిచి రెల్లిజిల్లాలో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో పోలీసులకు ఇచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకుని సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. దీని విలువ రూపాయలు 1,80,000 ఉంటుందని తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమంగా దేశదారు విక్రయాలు చేస్తే సిర్పూర్ నియోజకవర్గంలో కౌటాల, బెజ్జూర్, చింతల మానేపల్లి మండలాల ప్రజలు సమాచారం ఇవ్వాలని కోరారు.

# అట్టహాసంగా రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు



**బెల్లంపల్లి, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

మంచిరాల జిల్లా బెల్లంపల్లి లో తిలక్ స్టేడియంలో అండర్ 19 ఇయర్స్ బాల బాలికల ఎస్ జి ఎఫ్ సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్, కం సెలక్షన్స్ పోటీలు అట్టహాసంగా జరిగాయి. ఆదిలాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో తలపెట్టిన ఈ పోటీలను బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ప్రారంభించారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో రాష్ట్రంలోని పూర్వపు పది జిల్లాల నుండి 9 బాలికలు, 8 బాలురు టీమ్‌లు పాల్గొన్నా యి. 360 మంది క్రీడాకారులు, 40 మంది టీమ్ మేనేజర్ కోచ్ లు హాజరయ్యాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాలేజ్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి టోర్నమెంట్ ఆర్గనైజర్ బి బాబురావు, డిఐఈఓ కే అంజయ్య పాల్గొన్నారు. ఈ పోటీల ప్రారంభించవంలో బెల్లంపల్లి సిఐ దేవయ్య ఆర్డీవ హరికృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు కే రామ్మోహన్ రావు, ఎండి యాకూబ్, రవి, చాంద్ పాషా, రాజ్ ఎ మహమ్మద్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డిసంతోష్, చిన్నక్క, యాదగిరి పాల్గొన్నారు.

# తీర్థయాత్రల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సుల ఏర్పాటు

## రీజనల్ మేనేజర్ సాలొమాన్

**ఆదిలాబాద్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**




పుణ్యక్షేత్రాల దర్శనం, తీర్థయాత్రల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తుందని ఆర్ఎం సోలోమన్ అన్నారు. తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రం అరుణాచలం గిరి ప్రదక్షిణకు వెళ్లే భక్తులకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. ముందస్తుగా బుక్ చేసుకున్న ప్రయాణికులతో శనివారం ప్రత్యేక బస్సు బస్టాండ్ నుంచి మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరింది. కాగా ఆర్ఎం సోలోమాన్, డిప్యూటీ ఆర్ఎం ప్రవీణ్, ఆర్ఎంఒ ప్రణీత్, డీఎం కల్పనతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ.. ప్రయివేటు ట్రావెల్స్ తరహాలో ఆర్టీసీ సైతం పుణ్యక్షేత్రాల దర్శనం కోసం స్పెషల్ ప్యాకేజీలతో బస్ సౌకర్యాన్ని కల్పిస్తోందని తెలిపారు. ముందస్తు బుకింగ్ లకు అవకాశం కల్పించడంతో సంపద ప్రయాణికులతో స్పెషల్ బస్సు అరుణాచలం బయలు దేరినట్లు తెలిపారు. వెళ్లే మార్గంలోని వెల్లూరు, కాణిపాకం వంటి క్షేత్రాలను దర్శించుకుని, అరుణాచలం చేసుకుని గిరి ప్రదక్షిణ చేస్తారన్నారు. 12వ తేదిన వీరు తిరిగి ఆదిలాబాద్ కు వస్తారన్నారు. పెద్దవారికి 5 వేలు, పిల్లలకు 3200 రూ.ల టికెట్ ఉంటుందన్నారు. శభరిమలై క్షేత్ర దర్శానానికి కూడా ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయనున్నామని, ఆర్టీసీ కల్పిస్తున్న అవకాశాలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎం.ఎఫ్ శ్రీకర్, రాజేందర్, ఎస్ఎం శ్రీనివాస్, రిజర్వేషన్ కౌంటర్ ఇంచార్జీ ఎస్.ఏ హుస్సేన్ పాల్గొన్నారు.



## పట్టుపురుగుల పెంపకంపై
# అవగాహన సదస్సు

**జన్నారం, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలం లోని దేవునిగూడ, లోతొర్రే తాండ గ్రామ పంచాయతీలో రైతులకు శనివారం రోజున పట్టు పురుగులపై ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్రం, కేంద్రీయ పట్టు మండలి, ములుగు మరియు తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.జి.రాఘవేందర్, టెక్నికల్ అధికారి మాట్లాడుతు, చిన్న, సన్న కారు రైతులకి పట్టు పురుగుల పెంపకంతో వారు ఆర్థికంగా ఎదగవచ్చనీ, కష్టపడితే లాభంలో దీనికీ వేరె ఏ పంటలు సాటి రాదని తెలిపారు, శాఖ అధికారులు ఎప్పుడు అందు బాట్లో ఉంటారని, సహకారం అందిస్తారని తెలిపారు ప్రభుత్వం ఇచే సబ్సీడీలు ఉపయోగించుకొని జన్నారం మండలంను ఒక సెరికల్చర్ క్లస్టర్ లాగ తాయారు కావాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు 35 మంది గిరిజన రైతులు పాల్గొన్నారు.

# సర్వేను పరిశీలించిన కలెక్టర్

**ఆసిఫాబాద్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని వార్డునెం.15లో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేతీరును కలెక్టర్ వెంకటేష్‌ధోత్రే పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేలక్ష్యాన్ని నెరవేర్చే బాధ్యత ఎన్యురేటర్లపై ఉంటుందన్నారు. నిర్దేశించిన ఫారంలో ఇచ్చిన ప్రతి అంశాన్ని ప్రజల నుంచి సేకరించాలన్నారు.

# సర్వేకు బయలుదేరిన సిబ్బంది

**ఆదిలాబాద్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, ఉపాధి, కుల సర్వే, కుటుంబ సమగ్ర ఇంటింటి సర్వే శనివారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా సర్వే సిబ్బంది సర్వేకు బయలుదేరారు. ఆదిలాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి సంబంధిత ఫామ్‌లు, బుక్లెట్‌తో ఆయా గ్రామాల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు పయనమయ్యారు. శనివారం నుంచి ఈ సర్వే జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో నిర్వహించనుండగా, జిల్లాలోని ఇండ్ల సంఖ్యను గుర్తించి నివేదికలు అందజేశారు.

# ఎంఈఓను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**బోథ్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కుమ్మరి పోశెట్టిని బోథ్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సన్మానించారు. మండలంలో ప్రభుత్వ విద్యా విధానాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఆయనను సన్మానించిన వారిలో మాజీ మార్కెట్ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, కిసాన్ సెల్ నాయకులు బూర్గు మల్లేష్, నియోజకవర్గ సేవాదళ్ నాయకుడు సల్ల రవి ఉన్నారు.



# సందేహాలను నివృత్తి చేస్తూ ముందుకు సాగాలి : కలెక్టర్

**ఆదిలాబాద్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కుల సమగ్ర సర్వే ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభం అయింది. ఈ నేపథ్యంలో సర్వేపై హైదరబాద్‌లోని తన క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో ఇళ్ల జాబితా (హౌస్ లిస్టింగ్) పూర్తి చేసుకుని ఇంటింటి సర్వే ప్రారంభమయిన సందర్భంగా కలెక్టర్లు, ఎన్యుమరేటర్లు పకడ్బందీగా సమగ్ర సర్వే సమాచారం నమోదు చేయాలని తెలిపారు. ఇందులో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని,వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా ఎన్యుమరేటర్లు, కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అపో



హలు పడకుండా ఎన్యుమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని కోరారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యుమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని,మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములయ్యేల చూడాలని,ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అందించి,వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలి పారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. సర్వే కోసం జారీ చేసి న బుక్‌లెట్‌లో మొత్తం 56 అంశాలున్నా యని, ఎలాంటి అనుమానాలు, సందేహాల కు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చిత మైన సమాచారం సేకరణతో సిబ్బంది న మోదు చేస్తున్నారని తెలిపారు.సర్వే ప్రక్రి యను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో,ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహిఇస్తున్నారని వివరించారు. ఏలాంటి సందేహాలు ఉన్న ఎంపిడిఓ, తహశీల్దార్ల దృష్టికి తేవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి,ఆర్డీవో వినోద్ కుమార్,జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, డిఈఓ ప్రణీత, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు..

**ఆదిలాబాద్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**



సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు జిల్లాలో నేటి నుండి నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ప్రజలు సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందనీ, ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆ ప్రకటనలో తెలిపారు.



## పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**బోథ్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి స్వప్న జిన్నింగ్ వరకు కార్యకర్తలతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలిసి బైకులపై వెళ్లి సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.తేమ శాతం లో సడలింపులు ఇవ్వాలని, ఇప్పటికే పత్తి పైన పెట్టుబడులు చాలా అయ్యాయని, పత్తి ఏరడానికి కూలీలు దొరకక నానా అవస్థలు పడుతున్నామని సీసీఐ కేంద్రానికి వచ్చిన అనిల్ జాదవ్‌తో రైతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని, పత్తి రైతులకు కనీస మద్దతు ధర కల్పించకుండా తేమ శాతంతో వారిని పిక్కుతుంటున్నా యని అన్నారు. పత్తి రైతులకు మద్దతు ధరతో పాటు తేమ శాతం కూడా పెంచేంత వరకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన కుటుంబ సర్వే

**ఆదిలాబాద్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే జిల్లా కేంద్రంలో శనివారం మధ్యాహ్నం నుంచి ప్రారంభమైంది. ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు తెలుసుకుంటున్నారు. మున్సిపల్ సీనియర్ అకౌంటెంట్, సూపర్‌వైజర్ .జీ. శ్రీనివాస్, ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల గెస్ట్ ఫ్యాకల్టీ సుమయ్య సుల్తానా వార్డు నంబర్ 14 సంజయ్ నగర్ కాలనీలో సర్వే ప్రక్రియను మొదలుపెట్టారు. ఈ సర్వేను మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు పరిశీలించి పలు సూచనలు చేశారు. తప్పులు దొర్లకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు.



# 'బీఆర్ఎస్ నేతలు గుండాయిజం చేస్తే సహించేది లేదు'





- బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆడే గజేందర్
- ఆధిపత్యం కోసం కాకా అభివృద్ధి కోసం పాటుపడదాం
- ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం మానుకోవాలి
- భారీ ర్యాలీతో బోథ్‌లో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

**బోథ్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ఫ్లెక్సీ చించి వేయడంతో ఏర్పడ్డ రగడ కొనసాగుతోంది. శనివారం బోథ్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ చించిన ఘటనకు నిరసనగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దిష్టిబొమ్మను బోథ్ పట్టణంలో ప్రధాన వీధుల గుండ ఊరేగించి స్థానిక అంబేద్కర్ చౌరస్తా దగ్గర దహనం చేశారు. బీఆరెస్ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ చింపడం రౌడీయిజమేనని ఆ రౌడీ యిజా న్ని సహించేది లేదని హెచ్చరించారు. గతంలో ఫ్లెక్సీ చించి వేసి చిల్లర రాజకీయాలు లేవని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అహంకారంతో తన ఫ్లెక్సీలే తప్ప ఇతర ఫ్లెక్సీలు ఉండకూడదన్న ఉద్దేశ్యంతో ఫ్లెక్సీలు చింపడం జరిగిందని అది ఆయన అహంకారానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ఆధిపత్యం అనేది అభివృద్ధిలో చూపించాలి గాని చెత్త రాజకీయాల్లో కాదని అన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధిని చూడలేక అరచేతిని అడ్డుపెట్టి సూర్యుని వెలుతురు ఆపలేరని నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ నేతలు నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలని, తరువాత అభివృద్ధిపై కలిసికట్టుగా దృష్టి సారించాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, వైస్ చైర్మన్ ఆడే వసంత్, నాయకులు ప్రఫూల్ రెడ్డి,రాజు యాదవ్,షేక్, మహేందర్, ఇంద్రారెడ్డి , అబ్బు, ఇస్రు పటేల్ లక్ష్మణ్ రమేష్ రాజు రెడ్డి, మహమ్మద్, షాకీర్ పోతారెడ్డి, వినయ్ రెడ్డి, అరుణ్ రెడ్డి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో కళాకారులకు కొదవలేదు

**ఆదిలాబాద్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ అందాలు సినీ పరిశ్రమతో పాటు టూరిస్టులు సైతం ఆకట్టుకుంటాయని,అదేవిధంగా జిల్లాలో కళలకు,కళాకారులకు కొదవ లేదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. యువత సినిమా రంగంలో తమ కలను నిరూపించుకుంటూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. శనివారం యాదవ సంఘం భవనంలో నూతన సినిమా ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన క్లాప్ కొట్టి అనాథ ప్రేమా సినిమాను ప్రారంభించారు. ఏబి క్రియేషన్స్ ఆధ్వర్యంలో డైరెక్టర్ గాజు గౌడ్ దర్శకత్వంలో నూతన చిత్రం అనాథ ప్రేమ షూటింగ్ ప్రారంభోత్సవంలో పాల్గొని నటీనటులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మొదట వినాయకుడి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత కళానైపుణ్యానికి పదును పెడుతూ చిత్ర పరిశ్రమల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ. 4వేల కోట్లతో ఆదిలాబాద్ ను గణనీయంగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు.ఇందులో చిత్రం యూనిట్ సభ్యులు డైరెక్టర్ గజ్జు గౌడ్,భూపతి, నారాయన్ రెడ్డి.హీరోలు కళ్యాణ్,హీరో బిమేష్,హీరోయిన్ యోగితా, విలన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.




**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.

**ఆదిలాబాద్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను**

ఆదిలాబాద్ రూరల్, జైనాథ్, గుడిహత్నూర్, మావాల,
సిరికొండ, నేరడిగొండ బజార్‌హత్నూర్, ఇంద్రవెల్లి, ఉట్నూర్,
నార్నూర్, తాంసి, భీంపూర్ తలమడుగు, బేల

ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition

ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో
మీ బయోడేటాను పంపండి.

ప్రభాత సమాచారం Digital Edition
మంచిర్యాల జిల్లా వార్తలు
TELANGANA TELUGU DAILY

# జిల్లా కేంద్రంలో స్టేడియం ఏర్పాటుకు స్థల పరిశీలన

**మంచిర్యాల, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని సాయికుంటలో స్పోర్ట్స్ సేడియం ఏర్పాటుకు 12 ఎకరాల స్థలాన్ని శనివారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్‌రావు, కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే స్థలానికి సంబంధించిన హద్దుల ను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, పబ్లిక్ హెల్త్ డీఈ మధూకర్, నాయకులు తూముల నరేష్, పూదరి తిరుపతి పాల్గొన్నారు.
ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సాయికుంటలో గల బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు ఇటీవల అస్వస్థతకు గురి కాగా శనివారం ఆయన కలెక్టర్ కుమార్‌దీపక్‌తో కలిసి సందర్శించారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులను పరామర్శించి వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేతలు పిల్లలతో రాజకీయం చేయడాన్ని మానుకోవాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే సంక్షేమానికి మారుపేరని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ హయాంలో 6 నెలలుగా పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులను క్లియర్ చేశామన్నారు. నాలుగేళ్ళుగా పెండింగ్‌లో ఉన్న అద్దె భవనాల బిల్లులను క్లియర్ చేశామని, అలాగే డైట్ చార్జీలను 40శాతం,



కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఘనత మా ప్రభుత్వానిదేనని అన్నారు. ఆయన వెంట అధికారులు, నాయకులున్నారు.



## మందమర్రిలో నకిలీ నోట్ల కలకలం

**మందమర్రి, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
మందమర్రి పట్టణంలోని పాల చెట్టు ఏరియాలో శుక్రవారం నకిలీ నోట్ల కలకలం సృష్టించింది. అక్కడ జరుగుతున్న కూరగాయల సంతలో పవన్ కుమార్ అనే హెూల్ సేల్ వ్యాపారి చిరు వ్యాపారులకు కూరగాయలు సరఫరా చేసి, వారి వద్ద నుంచి డబ్బులు తీసుకున్నాడు. ఇంటికి వెళ్లి వాటిని లెక్కించగా, ఐదు నకిలీ 200 రూపాయల నోట్లను గుర్తించాడు. ఈ విషయాన్ని అతను స్థానిక పోలీసులకు తెలియజేసి, నకిలీ నోట్ల వ్యాప్తిని అరికట్టడంలో సహకారం కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బెల్లంపల్లి, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నెపల్లి మండలం మాడవెల్లి గ్రామంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పప్పుల రామాంజనేయ, సర్పంచ్ హరి పంతులు,స్థానిక రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## సర్వేను పరిశీలించిన ఎంపీడీఓ



**జన్నారం, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని 29 గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్న కుటుంబ సర్వే ప్రక్రియను జన్నారం ఎంపీడీవో శశికళ శనివారం పరిశీలించారు. మండలంలోని పొన్కల్ గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని పరిశీలించి ఏన్యూమరేటర్లకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఇచ్చిన ఫార్మెట్లో ఎలాంటి తప్పులు లేకుండా రాయాలని అన్నారు. కుటుంబ యజమాని చెప్పిన వివరాలు మాత్రమే పొందుపరచాలని సూచించారు. ఇన్చార్జ్ ఈఓపీఆర్డీ జలంధర్, పొనకల్ ఈవో రాహుల్ పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేయించుకోవాలి

**జన్నారం, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని అన్ని గ్రామాల్లో 18 సంవత్సరాలు దాటిన వారు ఓటరుగా పేరును నమోదు చేయించుకోవాలని తహశీల్దార్ రాజ మనోహర్ రెడ్డి అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శని, ఆదివారాల్లో ఓటరు నమోదుకు అవకాశం ఉందన్నారు. 18 సంవత్సరాలు దాటిన వారు బూత్ లెవెల్ అధికారులుగా ఉన్న అంగన్వాడీ టీచర్లను సంప్రదించి పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని యువతియువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అమరవీరుల సంస్మరణ సభ




**జన్నారం, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
మండలంలోని చింతగూడలో శనివారం సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభను ఆ పార్టీ మండల అధ్యక్షుడు పురం శెట్టి బాపు ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ఎంఎల్ న్యూ డెమోక్రసీ, జిల్లా కార్యదర్శి జాడి దేవరాజు, మండల అధ్యక్షుడు పురంశెట్టి బాపు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం అసువులు బాసిన అమరవీరులను స్మరించుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ప్రజల కొరకు పోరాడి దోపిడి వ్యవస్థను తమ్మి కొట్టడానికి కోసం తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టి పోరాటం చేసి మృతి చెందిన అమరుల త్యాగాలు మరువలేనివి అన్నారు. కార్యక్రమంలో పి ఓ డబ్లు జిల్లా కార్యదర్శి రమాదేవి, నాయకులు మల్లేష్ రజిత పోసవ్వ ఏసు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పట్ల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో



**మంచిర్యాల, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని శనివారం మంచిర్యాలలోని ఐబీ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. దివాకర్‌రావు మాట్లాడుతూ ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. వెంటనే కేసీఆర్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నాయకులు గాదె సత్యం, అంకం నరేష్, తాజుద్దీన్, తోట తిరుపతి, ఎర్రం తిరుపతి, రవీందర్‌రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, తిరుపతి, మహ్మద్ రఫీ, శంకర్, ప్రదీప్, క్రాంతి, భానుచందర్, షారుక్, వేణుగోపాల్, అంకుస్ పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని సాధించడమే ధ్యేయం



### సి.పి.యస్.ఎమ్మెల్సీ అభ్యర్థి కృష్ణారావు

**జన్నారం, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులను తీవ్రంగా వేధిస్తున్న సిపియస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని సాధించడమే నా ధ్యాయమని సిపిఎస్ ఉపాధ్యాయ, అధ్యాపక ఎమ్మెల్సీ అభ్యర్థి కృష్ణారావు స్పష్టం చేశారు. సిపిఎస్ రద్దుకై మార్చ్ 2025లో జరగనున్న ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఉపాధ్యాయ శాసన మండలి బరిలో తాను నిలవబోతున్నట్టు పేర్కొన్నారు. మండలంలోని కవ్వాల్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. సిపిఎస్ విధానం అనేది ఉద్యోగుల భవిష్యత్తును అంధకారం చేస్తుందని కావున ఈ విధానం రద్దు చేయడానికి అందరం కలిసికట్టుగా పోరాడుదాం అని ఆయన ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ విధానం వచ్చి ఇప్పటికే 20 సంవత్సరాలు దాటిందని త్వరలోనే రిటైర్మెంట్ కూడా పెద్ద మొత్తంలో అవుతాయని,అందువల సాధ్యమైనంత తొందరలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎన్నికల కంటే ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేస్తామని మేనిఫెస్టోలో మాట ఇచ్చారని,దాని ప్రకారంగా తక్షణమే సిపిఎస్ను రద్దు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, రమేష్ చందర్, కాంతారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్వేను విజయవంతం చేయాలి

### బెల్లంపల్లి చైర్పర్సన్ జక్కుల శ్వేతశ్రీధర్



**బెల్లంపల్లి, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత పేర్కొన్నారు. శనివారం ఆమె పట్టణంలోని పదవ వార్డులో నిర్వహించిన సర్వేలో పాల్గొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటు వంటి సామాజిక, రాజకీయ,ఆర్థిక, విద్య,ఉపాధి,కుల సమాచార సేకరణ సర్వేలో పాల్గొని వార్డుకు సంబంధించిన లబ్ధిదారులు వారికి సంబంధించిన టువంటి సమాచారాన్ని పూర్తిగా వివరించాలని అధికారులకు సహకరించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పదవ వార్డు కౌన్సిలర్ కొక్కెర చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, సూపర్వైజర్ రాజేశ్వరి, పదో వార్డు ఆర్ పి కృష్ణవేణి, శ్రావణ్, రాంబాబు సర్వే సిబ్బంది పాల్గొనడం జరిగింది.

విలేకరులు కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
మంచిర్యాల జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
మంచిర్యాల, నస్పూర్, లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్, చెన్నూరు, బెల్లంపల్లి, కాసిపేట, తాండూరు, భీమిని, నెన్నెల, వేమనపల్లి, భీమారం, కోటపల్లి, జైపూర్, మందమర్రి, జన్నారం
ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

# ఆదర్శ కమ్యూనిస్టు టీఎస్ వెంకటరమణ

## సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**కాగజ్‌నగర్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

ఆదర్శ కమ్యూనిస్టు టీఎస్ వెంకటరమణ అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం పట్టణంలోని రాయల్‌గార్డెన్స్‌లో ఆచరణవాది టీఎస్ వెంకరమణ పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎంతోమంది తాము కమ్యూనిస్టులమని చెప్పుకుంటున్నా వారికి సిద్ధాంతంపై పూర్తిగా పట్టు ఉండదన్నారు. కానీ వెంకటరమణ మాత్రం కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని లోతుగా అధ్యాయనం చేశారని, దానిని పది మందికి చెప్పుతూ ఎంతో మంది కమ్యూనిస్టులను తయారు చేశారని కొనియాడారు. ఆయన ఆదర్శాన్ని పుణికిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జిరాములు రచించిన నక్సలిజం నాకేం నేర్పింది అనే పుస్తకాన్ని తమ్మినేని వీరభద్రం ఆవిష్కరించారు.

**నిత్యాన్నదాన సత్రం పరిశీలన..**

కాగజ్‌నగర్ బస్టాండులో మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేపడుతున్న నిత్యాన్నదాన సత్రాన్ని శనివారం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నదానం సమకూరుస్తున్న తీరుతెన్నులపై కోనేరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కోనేరు వంశీని వివరాలు అడిగితెలుసుకున్నారు.







# సర్వేలో నోడల్ అధికారులది కీలకపాత్ర

**ఆసిఫాబాద్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా శనివారం నుంచి ప్రారంభమైన ప్రశ్నావలి సేకరణ పకడ్బందీగా చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో ఆయన వివిధశాఖల అధికారులు, నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రారంభమయ్యే ప్రశ్నావళి సేకరణలో నోడల్ అధికారులు ప్రముఖపాత్ర పోషించాలన్నారు. సూపర్‌వైజర్లపై, ఎన్యూమరేటర్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. రోజువారీగా పూర్తిచేసే వివరాలను సాయంత్రం 6లోపు అందజేయాలన్నారు. ఎక్కడైనా తప్పు జరిగితే వెంటనే దానిని సవరించేలా పనిచేయాలని కప్పి పుచ్చేలా పని చేయకూడదన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సర్వే జిల్లాలో ఎటువంటి తప్పులు లేకుండా చూడాల్సిన బాధ్యత నోడల్ అధికారులపై ఉందన్నారు. ఎన్యుమరేటర్లు రోజుసర్వేకు సంబంధించిన పేపర్లు ప్రతి రోజు ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేపట్ల ప్రజల్లో ఏమైనా అపోహలు ఉంటే వాటిని తొలగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమగ్ర కుటుంబ సర్వేను పక్కాగా చేపట్టాలని కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధా శుక్లా తెలిపారు. శనివారం కాగజ్‌నగర్ పట్టణంలోని పలువార్డుల్లో సర్వే చేపడుతున్న సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అన్నారు. కోసిని గ్రామ పంచాయతీలోని పోలింగ్ కేంద్రాలు, కాగజ్‌నగర్‌లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాలతో కలిసి సందర్శించారు.

### ఒక్కరికి 350 పైగా కుటుంబాల కేటాయింపు

# అధిక భారాన్ని తగ్గించాలని అధికారులకు వినతి

**ఆసిఫాబాద్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో హాస్పిటల్ ఏరియా వీకర్ సెక్షన్ కాలనీలో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మహిళా ఉపాధ్యాయురాలికి 350 పైచిలుకు కుటుంబాల సర్వే చేయాల్సిందిగా అధికారులు కేటాయించడం జరిగింది దీంతో సదరు ఉపాధ్యాయులు సర్వే అధికారులు అందరూ ఐక్యమై ఆ ఉపాధ్యాయురాలికి కేటాయిం చిన 350 కి పైచిలుకు ఉన్న కుటుంబాల సర్వే



చేయడానికి సర్వేకు అదనంగా ఇద్దరు అధికా రులను కేటాయించి మొత్తం ముగ్గురు అధికారులతో ఈ ప్రాంతాన్ని సర్వే చేయించాల్సిందిగా కోరుతూ ఉపాధ్యా యులు, ఎంఈఓ మధుకర్, ఎంపీడీవో సుధాకర్‌లను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

# పీడీఎస్ బియ్యం స్వాధీనం..

**కాగజ్‌నగర్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని పాత ఆనంద్ టాకీస్ వద్ద గల ఓ గోదాం నుండి రాజేశం అనే వ్యక్తి పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలించుటకు డీసీఎం వ్యాన్‌లో లోడ్ చేస్తుండగా శనివారం తహసీల్దార్ కిరణ్ కుమార్ పట్టుకోవడం జరిగింది. తమకు అందిన పక్కాసమాచారం మేరకు వెళ్లి పట్టుకోవడం జరిగిందని, ఆ వ్యక్తిపై టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి వ్యాన్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు.





### ఉపాధ్యాయురాలు

# స్వప్నకు సన్మానం

**బెజ్జూర్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండలం మోట్లగూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించిన స్వప్న కాగజ్నగర్ మండలం చింతగూడ పాఠశాలకు ఇటీవల బదిలీ అయ్యారు. దీంతో శనివారం మొట్లగూడ పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయురాలు స్వప్న దంపతులను పూలమాల వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కొద్ది సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలుగా తమ పిల్లలకు విద్యాబుద్ధులు చదువుతోపాటు సంస్కారాన్ని నేర్పించారని, ఆమె సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు ,మాజీ ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

### సర్వేను సకాలంలో

# పూర్తి చేయాలి

**బెజ్జూర్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక విద్య ఆర్థిక ఉపాధి రాజకీయ కుల సర్వేను అత్యంత పగడ్బందీగా చేపట్టాలని సకాలంలో సర్వే పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి నదీమ్ అన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ,సబ్ కలెక్టర్ ల ఆదేశాల మేరకు మండలంలో పలు గ్రామాల్లో చేస్తున్న సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎనిమరేటర్లకు సూపర్వైజర్లకు మండల అధికారులకు తగు సూచనలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి కుటుంబం సర్వేలో పాల్గొనేలా అవగాహన కల్పించి సకాలంలో సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భువనేశ్వర్ ,ఎనిమినేటర్లు, సూపర్వైజర్లు ఉన్నారు.





# సీఎం దిష్టిబొమ్మ దహనం

## సీఎం స్థాయికి దగ్గట్లు మాట్లాడాలి : ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

మాజీముఖ్యమంత్రి కేసీ ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన బుల్డోజర్ వ్యాఖ్యలు నిరసిస్తూ శనివారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వ ర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌చౌక్‌లో సీఎం దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరైన విధానం కాదన్నారు. మూసి ప్రక్షాళన పేరుతో కోట్లు కాజేసే ప్రయత్నం చేస్తున్నారని దీన్ని ఆపేప్రయత్నం చేయడానికి సిద్ధమవుతున్న ప్రతిపక్షాలను అడ్డుకుంటున్నారన్నారు. మూసీప్రక్షాళన అడ్డుకుంటే బుల్డోజర్లతో తొక్కిస్తామని వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు అలీబీన్ అహ్మద్, రవి, అన్సార్, హైమద్, నిసార్, శ్రీనివాస్, భీమేష్, నారాయణ, కాసీం, బలరాం తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
కుమ్రంభీం జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
సిర్పూర్(టి), చింతలమానేపల్లి, కౌటాల, పెంచికల్‌పేట్, సిర్పూర్, దహేగాం, నార్నూర్, గాదిగూడ, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు),లింగాపూర్, తిర్యాణి, వాంకిడి, రెబ్బెన
ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రభాత సమాచారం Digital Edition
నిర్మల్ జిల్లా వార్తలు
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

# సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి





**■ వీడియోకాన్ఫరెన్సులో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలెక్టర్లతో సమీక్షా సమావేశంలో**

**నిర్మల్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శని వారం హైదరాబాద్ నుండి సమగ్ర కుటుంబ సర్వేపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి ఉప ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమగ్ర కుటుంబ సర్వేకు తీసుకుంటున్న చర్యలపై అధికారులు, కలెక్టర్‌లతో చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లును, ఎన్యూమరేటర్లును ఉప ముఖ్య మంత్రి అభినందించారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియతో యావత్తు దేశం మొత్తం తెలంగాణను గమనిస్తున్నదని తెలిపారు. ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియలో ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ఆయా మంత్రులు, ఎమ్మెల్యేలు భాగస్వాములు అయ్యేలా ఆహ్వానించాలని తెలిపారు.

సమగ్ర కుటుంబ సమాచారం సేకరణ వలన అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే సమాచారం గ్రామ స్థాయిలోని ప్రతి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామ, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అధికారులు సర్వే ప్రక్రియ ను నిరంతరం పరిశీలిస్తూ సిబ్బందికి తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, సర్వే కు ముందు రోజు గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంచార్జి డిఆర్ఓ రత్నాకళ్యాణి, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శంకర్, అంబాజీ, శ్రీనివాస్, మోహన్ సింగ్, ఏడి మార్కెటింగ్ శ్రీనివాస్, ఏడి సర్వే, లాండ్ రికార్డ్ రాథోడ్ సుదర్శన్, మున్సిపల్ కమిషనర్లు ఖమర్ అహ్మద్, రాజేష్ కుమార్, మనోహర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన
# విద్యను అందించాలి

**మండల విద్యాధికారి విజయ్ కుమార్**



**కుభీర్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
విద్యరులకు నాణ్యమైన విద్యను అందించేలా చూడలని పాఠశాల ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి విజయ్ కుమార్ సూచించారు. శనివారం మండలంలోని ఫార్డి కె, సెరపెల్లి తండా 2 పాఠశాలలను పరిశీలించారు. దీంతో పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు పాలు సూచనలు సలహాలు అందించారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠలు శ్రద్దగా విని మంచి ఫలితాలు సాధించేలా చూడలని అన్నారు అదే విదంగా విద్యార్థులకు మధ్యన భోజనం నాణ్యతతో కూడిన భోజనం అందించేలా చూడలని నిర్వహకులకు తెలిపారు. ఎన్ఏఎస్ మసక్స్ టెస్ట్ నిర్వహించారు.

# సర్వేకు సహకరించాలి..

**సారంగాపూర్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించాలని మండల ప్రత్యేక అధికారి బాలగ్ అహ్మద్ అన్నారు. శనివారం మండలంలోని చించోలి(బి) గ్రామంలో అధికారులు ఇంటింటి సమగ్ర సర్వే ను చేపట్టారు. నిర్వహణను పరిశీలించి వారి సందేహాలను నివృత్తి చేసారు. సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వేకు ఇళ్లకు వచ్చే ఎన్యూమ రేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని కోరారు. ఎంపీఓ అజీజ్ ఖాన్ ఉన్నారు.

# కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి



**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో కోరారు. సర్వేపై వివిధ శాఖల అధికారులతో చర్చించడం జరిగిందని, ఈ సర్వే పూర్తిగా ప్రభుత్వపరంగా చేపడుతున్నదని, సర్వే ఆధారంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయబడతాయని, కావునా సర్వేలో ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కొన్ని గ్రామాలలో సర్వేను బహిష్కరించడం సరికాదని, జిల్లాలో వివిధ కారణాలతో సర్వేను బహిష్కరించిన, అడ్డుకునే ప్రయత్నం చేసిన సంబంధిత వారిపై చర్యలు కఠిన ఉంటాయని కలెక్టర్ తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, సర్వే పై ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా ప్రజలందరూ సర్వేలో తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. సర్వే నిర్వహిస్తున్నందుకు ప్రభుత్వానికి వివిధ వర్గాల వారు అభినందనలు తెలియజేస్తూ ఈ సర్వేను తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నారని కలెక్టర్ తెలిపారు.సర్వేపై ఎటువంటి సందేహాలున్నా క్షేత్రస్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దారులు, అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సర్వేకు సహకరిస్తున్న ప్రజలందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలుపుతూ, ఎన్యుమరేటర్లకు, సిబ్బందికి సమాచారం అందించాలన్నారు.

# నేటి ప్రజావాణి రద్దు

**నిర్మల్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సమగ్ర సర్వేలో ప్రజలు అధికారులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. ప్రజావాణి రద్దు చేయడంతో ప్రజలెవరూ సోమవారం కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని, సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# ఉర్దూ దినోత్సవ వేడుకలు

**బాసర, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
బాసరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఉర్దూ)లో శనివారం ఉర్దూ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మైసాజి మాట్లాడుతూ ఉర్దూ భాషలో ఎంతో తీయదనం ఉందని పేర్కొన్నారు. ఉర్దూ సాహిత్యం చదవడానికి–వ్యాకరణం నేర్చుకోవడానికి సులువుగా ఉంటుందని తెలిపారు.

# కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ




**నిర్మల్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ నియోజకవర్గంలోని నిర్మల్ అర్బన్, నిర్మల్ రూరల్, సోన్, లక్ష్మణ్ చాందా, దిలావర్పూర్, నర్సాపూర్, మామడ మండలాలకు చెందిన 289 కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ. 2 కోట్ల 89 లక్షల రూపాయలు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీతో కలిసి శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు . ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం సైతం ఇవ్వన్నట్లు ప్రకటించిందన్న విషయాన్ని మరవరాదన్నారు . ఇప్పటికైనా రాబోయే కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం విధిగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు .మీ హామీలను నమ్మి మోసపోయి ఓటర్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంపిక చేసిందని, రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెపుతారని అన్నారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ గంగ్రత్ ఈశ్వర్, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి ,బిజెపి నాయకులు మాజీ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ , అధికారులు ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కాన్సర్ వ్యాధితో బాధపడుతునన బాలుడికి ఆర్థిక సాయం

**ముథోల్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
క్యాన్సర్ వ్యాధి బాధిత బాలుడికి భోస్లే నారాయణ రావు పటేల్ ఆర్థిక సాయం అందజేశారు. ముథోల్ మండల కేంద్రంలోని ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సయ్య కుమారుడు బ్లడ్ క్యాన్సర్ వ్యాధి నుండి సురక్షితంగా బయటపడ్డారు. ముథోల్‌కు చెందిన నర్సయ్య కుమారుడుకి బ్లడ్ క్యాన్సర్ వ్యాధి చికిత్స కోసం కాంగ్రెస్ ముథోల్ నియోజకవర్గ ఇంచార్జీ భోస్లే నారాయణ రావు పటేల్ 25000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. బ్లడ్ క్యాన్సర్ వ్యాధి నయం కావడంతో మాజీ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే
సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల
సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
నిర్మల్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
నిర్మల్ సిటీ, సోన్, లక్ష్మణచాంద, దిలావర్‌పూర్, నర్సాపూర్ (జి)
సారంగాపూర్, ఖానాపూర్, మామడ, కుంటాల
కుభీర్, బాసర, తానూర్, లోకేశ్వరం, పెంబి, దస్తూరాబాద్
ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో
మీ బయోడేటాను పంపండి.

# ఓటరు వివరాలను పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్



### అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**ఆదిలాబాద్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతున్న నేపథ్యం లో మండలం లోని పిప్పల్ కొటి గ్రామాన్ని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్యామల దేవి శనివారం సందర్శించి సర్వే చేపడుతున్న విధి విధానాలు, ఓటరువివరాలు అడిగి తెలుసు కున్నారు. సర్వేలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పక డ్బందీగా చేపట్టాలని సర్వే చేపడుతున్న సిబ్బందికి సూచించా రు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ నలంద ప్రియతో పాటు పలువురు ఉన్నారు.





## తాళం వేసిన ఇంట్లో చోరీ..

### 5గ్రాముల బంగారం, రూ.45 వేల నగదు చోరీ

**కుభీర్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
మండలంలోని సోనారి గ్రామంలో శుక్రవారం రాత్రి ఓ ఇంటి తాళాలు పగలగొట్టి దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకా రం.. అదే గ్రామానికి చెందిన సూర్య వంశీ దేవానంద్ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఇంటికి తాళం వేసి బంధువుల గ్రామమైన బెల్గాం గ్రామంలో నూతన గృహప్రవేశానికి వెళ్లారు. శనివారం ఉదయం దేవా నంద్ ఇంటి తలుపులు తెరిచి ఉండడం గమనించి ఫోన్ ద్వారా ఇంటి పక్క వారు సమాచారం అందించా రు. దేవానంద్ వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తలుపులు పగలగొట్టి ఉన్నాయి బీరువాలో ఉన్న ఐదు గ్రాముల బంగారం.. రూ. 45 వేల నగదు కనిపించ కపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. దొంగతనం జరిగిన ఇంటిని కుబీర్ ఎస్ ఐ పరిశీలించి దేవానంద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.

## ఇద్దరికి 14 రోజుల రిమాండ్

**ఆసిఫాబాద్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
పైపులు దొంగిలించిన కేసులో ఇద్దరు యువకులకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ శనివారం సీర్పూర్ కోర్టు తీర్పు నిచ్చింది. కెరమెరి ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కెరమెరి మండలంలోని గోయగాం గ్రామానికి చెందిన నాగోషే సత్తయ్య, మొహర్లె జన కిరావు రైతుల పంటపొలాల నుంచి 45 పైపులు దొం గిలించగా, 12.10.2024 లో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేపట్టి అదే గ్రామానికి చెందిన గౌత్రే గణపతి, వాంకిడి మం డలంలోని లంజన్ వీర గ్రామానికి చెందిన వాడై సుం దరంలను అందులో తీసుకుని విచారించగా నేరం రుజువుకావడంతో దొంగిలించిన పైపులు స్వాధీనం చేసుకుని వారిని కోర్టులో హాజరుపర్చగా ఇద్దరికీ 14 రోజులజ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ తీర్పు ఇచ్చింది.

## మహిళను వేధించిన ఒకరిపై కేసు

**మంచిర్యాల, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
ఆన్ లైన్ లో గృహిణిని వేధించిన వ్యక్తిపై వరంగల్ మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసినట్లు సిఐ వెంకటరత్నం తెలిపారు. వరంగల్ లోని అండర్ రైల్వే గేటు ప్రాంతానికి చెందిన వివాహితకు మంచిర్యాలకు చెందిన పైడిపాల రాజ్‌కుమార్‌తో రెండేళ్ల క్రిత పరిచయం ఏర్పడింది. మహిళను వేధిస్తుండగా బాధితురాలు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**తాండూర్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
బోయపల్లి బోర్డుకు చెందిన శ్రీనివాస్ ఆటోలో అక్ర మంగా మూడు క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తుండగా మండల పరిధిలో శుక్రవారం టాస్క్ ఫోర్స్ సిబ్బంది పట్టుకున్నారు. ఆటోతో పాటు బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకున్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**వేమనపల్లి, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
వేమనపల్లి మండల కేంద్రంలో ప్రాణహిత నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను శని వారం పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన ట్రాక్టర్ యజమాని, వాహన చోదకుడిపై కేసు నమోదు చేసిన ట్టు ఎస్సై శ్యాం ప్రసాద్ తెలిపారు. అక్రమంగా బియ్యం ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## ఇంగ్లీష్ బుక్ ఆఫ్ రికార్డులో జిల్లా కళాకారులు

**మంచిర్యాల, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
విశ్వఆర్ట్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో శనివారం నిర్వహిం చిన నాట్యోత్సవంలో మంచిర్యాల జిల్లా కళాకారులు ప్రతిభ కనబరిచారు. శ్రీ నందిని నృత్యాలయం ఫౌండర్, నాట్య విభూషణి అన్నం కల్పన శిష్య బృందం సాధిక, ఆలోకి, నికిత, అభిజ్ఞశ్రీ, కూచిపూడి నాట్య ప్రదర్శనలకు ఇంగ్లీష్ బుక్ ఆఫ్ రికార్డ్ ను ప్రధానం చేశారు. అలాగే గరువు అన్నం కల్పనను ఘనంగా సన్మానించారు.



## శబరిమలకు స్వాములు పాదయాత్ర



**ఆదిలాబాద్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుండి అయ్యప్ప స్వాములు కేరళ రాష్ట్రంలోని శ్రీ అయ్యప్ప సన్నిధానం శబరిమలకు శనివారం పాదయాత్రగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాంనగర్లోని శ్రీ భ్రమరాంభిక సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో గురుస్వామి మోక ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిలాబాద్ పట్టణం నుండి ఇది మూడవ సారి శబరిమలకు పాదయాత్రగా వెళ్తున్నట్లు స్వామి తెలిపారు.

# పదిలో రికార్డు పదిలం కోసం కసరత్తు షురు

### 11 నుండి పదికి సాయంత్రం ప్రత్యేక తరగతులు - ఫలితాలిస్తున్న డిఈఓ రవీందర్ రెడ్డి ఫార్ములా



**నిర్మల్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
జిల్లా విద్యాశాఖ అధికారిగా ఏ.రవీందర్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన నుండి మొదటిసారిగా పదవ తరగతిలో జిల్లాకు ద్వితీయ స్థానం రాగా , రెండు సార్లు ప్రథమ స్థానాన్ని దక్కించుకొని హ్యాట్రిక్ సాధించారు . ఇందుకు రవీందర్ రెడ్డి దూరదృష్టి , ప్రత్యేక ప్రణాళికలే కారణమని చెప్పవచ్చు .పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయంటే విద్యార్థులకు అవసరమగు మెటీరియల్ను అవసరమైతే దాతల సహకారంతో సమకూర్చడం చేస్తూ ఉంటారు .అంతేకాకుండా ఆయా సబ్జెక్టుల బోధకులకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఎలా బోధించాలో అవసరమగు మెళకువలను చెబుతారు. అంతే కాకుండా పరీక్షల్లో విద్యార్థులు ఏ విధంగా రాణించాలో అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవడానికి, ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తుంటారు. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడి సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థుల కోసం స్నాక్స్ లాంటివి ఏర్పాటు చేయడం వీరి ప్రతేకత. తరగతుల నిర్వహణ తీరును నిత్యం పర్యవేక్షిస్తూ సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేయడం వీరి ప్రత్యేకత. అవసరమైతే వెనుకబడిన విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలను కూడా వివరిస్తూ ఉంటారు .నిత్యం వీరు 16 గంటలు ఉద్యోగరీత్యా పనులలో నిమగ్నమై జిల్లాకలెక్టర్లతో శభాష్ అనిపించుకుంటుంటారు. స్వయంగా విషయ నిపుణుడు, నిగర్వి, ఘర్షణలకు అతీతుడు, అందరికీ మెప్పించి ముందుకు పోయే గుణం కారణంగా ఉపాధ్యాయుల తలలో నాలుకల మెదులుతుంటారు. అందుకే ఉపాధ్యాయులు డిఈఓ సూచనలను తూ.చా. తప్పక పాటిస్తుంటారు. కారణంగా జిల్లాలో విద్యాశాఖ ,రాష్ట్ర విద్యాశాఖ ఇచ్చే అన్ని టాస్కులలో జిల్లాను ముందంజలో ఉంచుతుంటారు రవీందర్ రెడ్డి. అంతేకాకుండా 10 ఫలితాల్లో కూడా తనకు తానే సాటి అన్నట్లుగా మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లాను ముందంజలో ఉంచుతూ ముందుకు సాగుతున్నారు . జిల్లాలోని ఏ పాఠశాలలోనైన, ఎక్కడ, ఏ సమయంలోనైనా ఏ సమస్య వచ్చినా ఈగల వాలడం, అక్కడికక్కడే ఆ సమస్యను పరిష్కరించే సత్తా గల విద్యాధికారి.

### 11 నుండి ప్రత్యేక తరగతులు...

ఈ సంవత్సరం రాబోయే పదవ తరగతిలో మూడోసారి మొదటి స్థానాన్ని సంపాదించి ముందుకు వెళ్లాలని తపనతో జిల్లా విద్యాశాఖ అధికారి తన ప్రత్యేక ప్రణాళికను ఉపాధ్యాయ లోకానికి అందించారు . ఈనెల 11 నుండి 31.డిసెంబర్ వరకు రోజు సాయంత్రం 4.15 గంటల నుండి 5.15గంటల వరకు ప్రత్యేక తరగతుల నిర్వహణకు షెడ్యూల్ ను సిలబస్ను జారీ చేశారు .ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకొని 100% విద్యార్థుల హాజరును ఉండేటట్లు చూడాలని సూచించారు .వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వారు ముందుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు .తరచూ ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తూ తీసుకోవలసిన చర్యలను కనుగొనాలన్నారు .అవసరమైతే పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ఆయా విద్యార్థుల స్థాయిలను వారికి తెలియపరచాలన్నారు. మరి ఈ సంవత్సరం ఎలాంటి ఫలితాలు వస్తాయో వేచి చూడాలి.



## ఘనంగా గోపూజోత్సవం

**బోథ్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
పవిత్ర కార్తీక మాసం గోపాష్టమీ నీ పురస్కరించుకొని శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయం లో సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేశ్ ఆధ్వర్యంలో పండితుల సమక్షంలో వేద మంత్రాలతో గోపూజ మహోత్సవ కార్యక్రమం జరి పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఎన్నికల్లో ఓటు వేసే ముందు. ఒక కాగితం పై గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని వ్రాసి ఓటు వేయాలని, గోవు విశ్వానికి తల్లివంటిది అని గోవును రక్షించుకునే భాధ్యత మన పైనే ఉందన్నారు. గోసంపద ఏ దేశంలో సమృద్ధిగా ఉంటే ఆ దేశం ఎంతో సంపన్నం గా ఉంటదన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని ఆత్మహత్య

**భైంసా, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**
మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం భైంసా మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ వివరాల ప్రకారం.. దేగాం గ్రామానికి చెందిన హన్మంతు (38) అనే వ్యక్తి కొన్ని రోజులుగా మద్యానికి బానిసై ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల పిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# మండుతున్న కూరగాయల ధరలు

## బెంబేలెత్తుతున్న పేద, సామాన్య ప్రజలు -తగ్గిన దిగుబడితో తప్పని ఇక్కట్లు

**ఇచ్చోడ, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. రోజు రోజుకూ పెరుగుతున్న కూరగాయల ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి. ఏ కూరగాయలు కొనాలన్నా ధరలతో బెంబేలెత్తుతున్నారు. గతంలో కిలోకు వెచ్చించిన ధరతో ఇప్పుడు కనీసం పావుకిలో రావడం లేదని వాపోతున్నారు. జిల్లాలో ప్రధానంగా పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని సంతల్లో కూడా కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. మార్కెట్‌లోకి వెళ్లాలంటే పేద, మధ్య తరగతి ప్రజలు ధైర్యం చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఐదు, ఆరు నెలల క్రితం కూరగాయల ధరలు అందుబాటులో ఉన్నా ఇప్పుడు ఆకాశాన్నంటుతున్నాయి. బెండకాయ, టమాట, పచ్చి మిర్చి, చిక్కుడు, వంకాయ, పాలకూర, దొండకాయ ఇలా ఒకటేమిటి పలు రకాల కూరగాయల ధరలు పెరిగాయి. నిన్న మొన్నటి వరకు కిలో బెండకాయ రూ. 30 నుంచి రూ.40 వరకు ఉండగా ఇటీవల కిలో బెండకాయ ధర రూ.60 పలుకుతోంది. వీటితో పాటు నిత్యావసరాల ధరలు కొండెక్కడంతో పేద కుటుంబాలకు మూడు పూటల కూరగాయల భోజనం తాహతుకు మించిన భారంగా మారుతోంది.

**తగ్గిన కూరగాయల సాగు..**

జిల్లాలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో వివిధ కూరగాయలు సాగవుతు న్నాయి. ఇవి జిల్లా అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదు. పట్టణాలు గ్రామాల్లో జరిగే వారంతపు సంతలకు వ్యాపారులు ఇతర ప్రాంతాల నుం చి తీసుకు వచ్చి కూరగాయలు విక్రయిస్తున్నారు. సాగు గణనీయంగా తగ్గి పోవడం, ఇతర ప్రాంతాల నుంచి రవాణా చేసుకోవాల్సి రావడంతో ధరలు మండుతున్నాయి. బెండకాయ, వంకాయ, పచ్చిమిర్చి, క్యారెట్, కాకర, గోరుచిక్కుడు, బీరకాయ, దొండకాయ, బీన్స్ ఏది కోందామన్న రూ.60 నుంచి 80 వరకు తక్కువ ఎక్కడా దొరకడంలేదు. వారం క్రితం వరకు టమాటలు కేజీ రూ.10 ఉండగా రూ.30కి చేరింది. కేజీ రూ.20 ఉన్న పచ్చిమిర్చి ప్రస్తుతం రూ.80కి చేరింది. కూరగాయల ధరలు భారీగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నలుగురు ఉన్న కుటుంబం వారం క్రితం కిలో కూరగాయలు కొనగా, ప్రస్తుతం పావుకిలోతో సరిపెట్టుకుంటున్నారు. మరి కొందరైతే చారు, పచ్చళ్లతోనే కడుపు నింపుకుంటున్నారు.

**కొండెక్కిన ధరలు...**

జిల్లాలోని ప్రధాన మార్కెట్‌లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతు న్నాయి. ప్రధానంగా కొన్ని రకాల కూరగాయల ధర వింటే ధడ పుడుతోంది. ఇటీవల వరుసగా పండుగలు రావడం.. వినాయక చవితి, దేవీనవరాత్రులు.. ఇలా పండుగలు రావడంతో అన్నదానాలు చేయడంతో వ్యాపారులు అమాంతం ధరలు పెంచారు. ఇప్పుడు కార్తీక సమాసం కావడంతో కూరగాయల ధరలు మరింత పెరిగాయి. చిక్కుడు రూ.80,వంకాయ రూ.60, బెండకాయ రూ.80, పచ్చిమిర్చి రూ. 60, బీరకాయ రూ. 80, క్యారెట్ రూ.60, దొండకాయ60, ఉల్లిగడ్డ రూ.30, పాలకూర రూ.60, కొత్తిమీర రూ.60 పలుకుతోంది. వీటితో పాటు పలు రకాల కాయగూరలు, ఆకు కూరల ధరలు సైతం పెరిగాయి. గత వారం, పది రోజులుగా కూరగాయల ధరలు విపరీతంగా పెరగడంతో సామన్య ప్రజలు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

**తగ్గిన దిగుబడి..పెరిగిన దిగుమతి..**

జిల్లాలో రైతులు సాగుచేస్తున్న కూరగాయలు ఇటీవల కురిసిన అకాల వర్షాలు దెబ్బతినడంతో దిగుబడులు తగ్గడంతో సరిపోవడం లేదు. రైతులు పండించిన వివిధ రకాల కూరగాయలు సుమారు పది వేల టన్నులు మాత్రమే దిగుబడి వస్తుంది. ప్రతీ రోజు జిల్లాకు 15 వేల టన్నుల కూరగాయలు అవసర మన్న అంచనాలున్నాయి. జిల్లా వివిధ ప్రాంతాల్లో సాగు చేస్తున్న కూరగాయలు మండలాల్లో జరిగే వారంతపు సంతలకు ఎక్కువగా మహారాష్ట్ర నుంచి 70 శాతం దిగుమతి అవుతున్నాయి. జిల్లాకు నిజామాబాద్, ఆదిలాబార్, నిర్మల్, కామారెడ్డి, హైద్రాబాద్ తదితర జిల్లాల నుంచి ఎక్కువగా దిగుమతి చేస్తుండడంతో రవాణా చార్జీలతో కలిపి ధరలు డబుల్ అవుతున్నాయి. సోరకాయ, క్యాప్సికమ్, క్యాబేజీ, క్యారెట్‌దిగుమతి అవుతున్నాయి.

# ఎంఈఓ పోశెట్టిని సన్మానించిన మున్నూరుకాపు సంఘ సభ్యులు

**బోథ్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన కుమ్మరి పోశెట్టిని పట్టణ మున్నూరు కాపు సంఘం తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మల్లెపూల శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి బోనగిరి కార్తీక్, కోశాధికారి బారె గోవర్ధన్, ఉపాధ్యక్షులు మల్లెపూల మహేందర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# అమరవీరుల సంస్మరణ సభ

**జన్నారం, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని చింతగూడలో శనివారం సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభను ఆ పార్టీ మండల అధ్యక్షుడు పురం శెట్టి బాపు ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ఎంఎల్ న్యూ డెమోక్రసీ, జిల్లా కార్యదర్శి జాడి దేవరాజు, మండల అధ్యక్షుడు పురంశెట్టి బాపు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం అసువులు బాసిన అమరవీరులను స్మరించుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ప్రజల కొరకు పోరాడి దోపిడి వ్యవస్థను తమ్మి కొట్టడానికి కోసం తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టి పోరాటం చేసి మృతి చెందిన అమరుల త్యాగాలు మరువలేనివి అన్నారు. వారి ఆశయ సాధన పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రతి మండలంలో సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో అమర వీరుల వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పిఓ డబ్లు జిల్లా కార్యదర్శి రమాదేవి, మల్లేష్ రజిత పోసవ్వ ఏసు తదితరులు పాల్గొన్నారు.




# 16న అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజ

**బెల్లంపల్లి, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఈనెల 16వ తేదీన కార్తీక మాసం సందర్భంగా మహా మండలి పూజ కార్యక్రమంను నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్ణయించింది. బెల్లంపల్లి పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో 16తేదీ శనివారం రోజున ప్రథమ మండల పూజ (మెట్ల పూజ) నిర్వహించుకోవడం జరుగుతుంది. ఉదయం హెూమం అభిషేకాలు మధ్యాహ్నం 12 గంటలకి అన్న ప్రసాద వితరణ సాయంకాలం ఆరు గంటలకి మెట్ల పూజ అనంతరం అల్పాహారం చేసి ఈ కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి భక్తులు, హిందూ బంధువులు అందరూ ఎక్కువ సంఖ్యలో పాల్గొని అయ్యప్ప కరుణాకటాక్షాలతో విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# బోథ్ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

**గుడిహత్నూర్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

బోథ్ నియోజవర్గంలో ఫ్లెక్సీ వివాదం రాజుకుంది. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను బోథ్ ఎమ్మెల్యే సమక్షంలో మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ తొలగించ్చారని గుడిహత్నూర్ మండలం కాంగ్రెస్ శ్రేణులు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దిష్టిబొమ్మ దహనం చేశారు.



# ఓటర్ నమోదును పరిశీలించిన తహసీల్దార్



**బెజ్జూర్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఓటర్ నమోదు కార్యక్రమాన్ని శనివారం తాసిల్దార్ భుమేశ్వర్ పరిశీలించారు. 18 సంవత్సరాలు పూర్తయిన యువతి యువకులు ప్రతి ఒక్కరు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. అందుకోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నేడు, రేపు ఈ నెల 9 ,10 తేదీల్లో సంబంధిత గ్రామాల్లోని పోలింగ్ బూత్లలో బి ఎల్ ఒలు ఓటర్ నమోదు చేసుకోవడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఓటర్ నమోదులేని జనవరి 1,2025 నాటికి 18 సంవత్సరాలు పైబడిన వారందరూ ఓటర్ నమోదు చేసుకొని రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకునేలా చూడాలని, బిఎల్ఓ లకు సూచించారు. ఈ సందర్భంగా ఆర్ఐ సంతోష్,సీనియర్ అసిస్టెంట్ అచ్యుత్ రావు, అంగన్వాడి టీచర్ శారద, బిసురేష్ తదితరులు ఉన్నారు.

# 11న కార్తీక మాస లక్ష దీపోత్సవం

## బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో నిర్వహణ

**బెల్లంపల్లి, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని నంబర్ టు మైదానంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో 11. కార్తీకమాస లక్ష దీపోత్సవ వేడుకలను నిర్వహించడానికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లను మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్ పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె శనివారం రోజు నంబర్ టు గ్రౌండ్లో కార్తీకమాస లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా పూజలు నిర్వహించి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేతశ్రీధర్,మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు, ఏసీపీ రవికుమార్, ఆర్డీవో హరికృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మునిమంద రమేష్, దావ రమేష్ ,మాజీ కౌన్సిలర్లు దెబ్బటి రమేష్ ,భూపెల్లి రాజేశ్వరి చిట్యాల మధు తదితర కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సహాయం

**జన్నారం, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని పోనకల్ గ్రామానికి చెందిన పేదింటి ఆడపిల్ల పెండ్లికి శనివారం రోజున జన్నారం మాజీ తాజా జడ్పిటిసి మరియు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ తల్లి తండ్రి లేని కీర్తిశేషులు మేకల రమేష్ లక్ష్మీల రెండవ కుమార్తె పెళ్లికూతురు శ్రీవాణి వివాహం కోసం చాలా ఇబ్బంది పడుతుందని తను చాలా పేదదని కార్యకర్తల ద్వారా తెలుసుకొని ఈ చిరు ఆర్థిక సహాయం అందజేశానని, ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ మాదాడి సరోజన రవీందర్రావు, స్నేహ యూత్ సభ్యులు రమేష్, నాయకులు నోముల రాజు, లచ్చన్న ప్రశాంత్, యువశక్తి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# కన్నప్ప నుంచి ప్రభాస్ పిక్ లీక్

మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహా భారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే ఈ సినిమా నుంచి రెబల్ స్టార్ ప్రభాస్ ఫొటో లీక్ అయిన విషయం తెలిసిందే. శివుడి భక్తుడిగా ఈ ఫొటోలో ప్రభాస్ కనిపిస్తున్నాడు. అయితే ఈ ఫొటో లీక్ చేసిన వారిపై సీరియస్ అయ్యింది కన్నప్ప టీం. ఎవరు లీక్ చేశారో తెలుసుకునేందుకు పోలీస్ కేసు పెట్టబోతున్నట్లు ప్రెస్ నోట్‌ని విడుదల చేసింది. కన్నప్ప టీమ్ నుంచి అత్యవసర, హృదయపూర్వక విజ్ఞప్తి. ప్రియమైన ప్రభాస్ అభిమానులు మరియు అందరి కథానాయకుల అభిమానులను కోరుతున్నది ఏమనగా...కన్నప్ప కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా మేము మా హృదయాలను, ప్రాణాలను అర్పించాం. రెండేళ్ల నిబద్ధతతో ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి తమ టీమ్ నిరంతరం కృషి చేస్తోంది. ఇలాంటి క్షణంలో కన్నప్ప సినిమా నుంచి ఒక వర్క్ ఇన్ ప్రోగ్రెస్ ఇమేజ్ అనధికారంగా లీక్ అయినందుకు చాలా బాధ పడుతున్నాం. ఈ లీక్ చేసిన వారిని ఎవరైనా కనుగొంటే, వారికి 5,00,000 రూపాయలు బహుమానంగా ఇస్తున్నాం. ఈ విషయం తెలుసుకున్న వెంటనే 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ట్విట్టర్ అకౌంట్‌కి డైరెక్ట్ మెసేజ్ పంపండి అని ప్రార్థిస్తున్నాం. అంటూ పోస్ట్ చేశారు.

# గేమ్ ఛేంజర్ టీజర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్ గా దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం "గేమ్ ఛేంజర్". ఈ సినిమా నుంచి అవైటెడ్ టీజర్ ని మేకర్స్ శనివారం రిలీజ్ చేశారు. ముందుగా థియేటర్స్ లో ఇండియా వైడ్ గా పలు థియేటర్స్ లో ప్లాన్ చేయగా లక్నోలో అయితే గ్రాండ్ గా ఈవెంట్ ని కూడా చేస్తున్నారు. ఇక ఈ సినిమా ఆన్లైన్ టీజర్ పై ఇపుడు అప్డేట్ వచ్చేసింది. దీని ప్రకారం ఈ టీజర్ ని మేకర్స్ శనివారం మూడు భాషల్లో ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా దిల్ రాజు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.



MOVIE TIME




# క్రూషియల్ రోల్‌లో శ్రీకాంత్

సాయిదుర్గతేజ్ కథానాయకుడిగా రోహిత్ కేపీ దర్శకత్వంలో ఓ పీరియాడ్ యాక్షన్ డ్రామా రూపొందుతున్న విషయం తెలిసిందే. కె.నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి నిర్మాతలు. ఐశ్వర్యలక్ష్మి కథానాయిక. ప్రస్తుతం ఈ పాన్ ఇండియా సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో శ్రీకాంత్ క్రూషియల్ రోల్ పోషిస్తున్నారు. ప్రమోషన్‌లో భాగంగా ఆయన పాత్రను పరిచయం చేస్తూ ఓ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో శ్రీకాంత్ రగ్గడ్ లుక్‌తో కనిపిస్తున్నారు. సాయిదుర్గతేజ్ పవర్‌ఫుల్ పాత్ర ఇందులో చేస్తున్నారని, పాన్ ఇండియా స్థాయిలో సినిమాను విడుదల చేయనున్నామని మేకర్స్ తెలిపారు.



# వాకిలి పద్మ

ఘటోత్కచుడి కుమారుడు బార్బరికుడు పాత్ర ఆధారంగా రూపొందిస్తున్న చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. మోహన్ శ్రీవత్స దర్శకుడు. విజయ్‌పాల్ రెడ్డి అదిధాల నిర్మాత. శుక్రవారం ఈ సినిమా నుంచి ఉదయభాను పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో ఆమె వాకిలి పద్మ అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుందని, కథాగమనంలో కీలకంగా ఉంటుందని చిత్రబృందం పేర్కొంది. చాలాకాలం విరామం తర్వాత ఉదయభానుకు మంచి పాత్ర దక్కిందని నిర్మత తెలిపారు. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామనిపేర్కొన్నారు.



## సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### తెలంగాణ రాష్ట్ర జేపీసీ సహాయ కార్యదర్శి మాజీ సర్పంచ్ రాజేందర్

**ముథోల్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

సర్పంచుల బకాయి బిల్లులను తక్షణమే చెల్లించాలని హైదరాబాద్‌లోని మినిస్టర్ క్యాంప్ ఆఫీసులో బీసీ సంక్షేమ రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి తెలంగాణ రాష్ట్ర సర్పంచుల జేపీసీ సహాయ కార్యదర్శి ముథోల్ మాజీ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచులు గతంలో పనిచేసిన పెండింగ్ బిల్లులను డిసెంబర్ 2024 లోపు మంజూరు చేసి ఆ సర్పంచులను ఆదుకోవాలని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి పనులకు ఆటంకాలు లేకుండా డబ్బులను సమకూర్చి విధులు నిర్వహించామన్నారు. వ్యక్తిగత జీవితంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సర్పంచ్ పదవి కాలం గడిచి ఎనిమిది నెలల పూర్తయిందని పేర్కొన్నారు. సర్పంచులు చెల్లించాల్సిన బిల్లులపై ఎటువంటి స్పష్టత లేదన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించనట్లైతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తముగా ఉన్న 12769 గ్రామాల సర్పంచులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్ర సర్పంచ్ సంఘ ప్రతినిధులతో చర్చకు పిలిచి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచుల జేపీసీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులందరినీ ఓటరుగా నమోదు చేయాలి



**ఆసిఫాబాద్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో అర్హత గల 18సంవత్సరాలు నిం డిన ప్రతిఒక్కరిని ఓటరుగా నమోదు చేయా లని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఓటరు నమోదునవరణల కోసం జిల్లా కేంద్రంలోని అంబే ద్కర్‌చౌక్ వద్ద ప్రత్యేక ప్రచార దినాల్లో భాగంగా బీఎల్‌వోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రాన్ని ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరిని ఓటరుగా నమోదు చేస్తామని తెలిపారు. దీని కోసం శని,ఆదివారాల్లో ప్రత్యేకప్రచారదినాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తయిన యువతి యువకులు ప్రతి ఒక్కరు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నేడు, రేపు ఈ నెల 9 ,10 తేదీల్లో సంబం ధిత గ్రామాల్లోని పోలింగ్ బూత్లలో బిఎల్‌ఒలు ఓటర్ నమోదు చేసుకోవడం జరుగుతుందని, ఓటరు నమోదు కోసం ఫాం-6, అభ్యంతరాలు ఫాం-7,సవరణలకుఫాం-8ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనవరి1, 2025నాటికి 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు.

## రిమ్స్ ఆస్పత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**ఆదిలాబాద్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

రిమ్స్ ఆస్పత్రిని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ ప్రాంతాల నుండి వస్తున్న రోగులకు అందుతున్న వైద్యం తీరును తెలుసుకుని స్వయంగా ఎమ్మెల్యే శనివారం రిమ్స్ ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, పలువురు డాక్టర్లతో కలిసి ఆసుపత్రిలోని జనరల్ వార్డ్, చిల్డ్రన్స్ వార్డు, తదితర వార్డులను తిరుగుతూ రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రికి ఎంతో నమ్మకంతో వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని రిమ్స్ డైరెక్టర్ తో పాటు వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు.

# సింగరేణి పరిరక్షణకు పోరాటాలు






### సిపి(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శి

**బెల్లంపల్లి, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

తెలంగాణకే తలమానికమైన సింగరేణి పరిరక్షణకు సమరశీల పోరాటాలు చేస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. శనివారం సీపీఎం పార్టీ మూడవ మహాసభల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగ పరిశ్రమలు లేకుండా చేయాలని మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా ఆదాని, అంబానీలకు బొగ్గు బ్లాకులను కట్ట బెట్టేందుకు చూస్తుందన్నారు. ఇప్పటికే లాభాల్లో ఉన్న అనేక పరిశ్రమలను ఆదానికి కట్టబెట్టారన్నారు. సింగరేణిలో రానున్న రోజుల్లో భూగర్భ గనులు మూత పడనున్నాయని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని నూతన గనులను ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణిలోని 4 బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటా యించాలన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిం చాలన్నారు. హైపవర్ కమిటీ వేతనాలను అమలు చేయాలన్నారు. సీపీఎం నాయకులు పాలడుగు భాస్కర్, సంకె రవి, పైళ్ల ఆశయ్య పాల్గొన్నారు.

### జిల్లా కమిటీ ఎన్నిక...

సీపీఎం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. జిల్లా కార్యదర్శిగా సంకె రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా గోమాస ప్రకాష్, కనికరపు అశోక్, ఎర్మ పున్నం, జిల్లా కమిటీ సభ్యులుగా బోడెంకి చందు, గుమాస అశోక్, దాగం రాజారాం, రంజిత్‌కుమార్, శ్రీనివాస్, శ్యామల, ఉమారాణి, ప్రేమ్‌కుమార్, లింగన్న తదితరులును ఎన్నుకున్నారు.

## ఓటరు జాబితా సవరణను పకడ్బందీగా నిర్వహించాలి

**నిర్మల్, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం నిర్మల్ రూరల్ మండలంలోని కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సంద్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే నవంబర్ 08,09 (అనగాశని, ఆదివారాలు)న అన్ని పోలింగ్ బూత్‌లలో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటరుగా నమోదు, పేరు, చిరునామా, తదితర వివరాల్లో తప్పులు ఉన్నట్లయితే తమ అభ్యంతరాలను అధికారులకు ఆధారాలతో తెలుపవచ్చునన్నారు. జనవరి 01, 2025 నాటికి 18 ఏండ్లు నిండబోవు యువతి యువకులు ఫారం నెంబర్ 6 తో ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చునన్నారు. కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేయుటకు ఫారం-6, ఓటరు జాబితాలో అభ్యంతరాలకు ఫారం-7, జాబితాలో మీ చిరునామా, సవరణలు చేయుటకు ఫారం-8 ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అంతకుముందు పాఠశాలను పరిశీలించి, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులకు, ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీరు అందించాలని, మరుగుదొడ్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ రత్న కళ్యాణి, బూత్ స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.





## పెద్ద ధర్మారం సమీపంలో పెద్దపులి

**కాసిపేట, నవంబర్ 9 (ప్రభాత సమాచారం)**

కాసిపేట మండలంలోని పెద్ద ధర్మారం సమీపంలోకి శనివారం తెల్లవారుజామున పెద్దపులి వచ్చింది. దీంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. గత ఆదివారం మామిడిగూడెం పంచాయతీ గోండుగూడకు చెందిన చిత్రు అనే గిరిజన రైతుకు చెందిన ఆవుల మందపై పెద్దపులి దాడి చేసి మూడు ఆవులను చంపిన విషయం తెలిసిందే. సురక్షిత ఆవాసం కోసం వెతుకుతూ మూడు రోజుల క్రితం పెద్దపల్లి కవ్వాల అభయారణ్యంలోకి వెళ్లినట్లు సమాచారం. శనివారం తెల్లవారుజామున పెద్ద ధర్మారం గ్రామానికి అతి సమీపంలోని రహదారిపై పులి అడుగులు కనిపించడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. పంటచేన్లలో కాపలా ఉన్న కొందరికి పెద్దపులి అరుపులు వినిపించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా పత్తి పంట చేతికి రావడంతో పులి భయంతో పత్తి తీసేందుకు కూలీలు రావడం లేదని రైతులు వాపోతున్నారు. ముత్యంపల్లి అటవీ సెక్షన్ పరిధిలోని పెద్దపులి రావడంతో అటవీ శాఖ సిబ్బందిని అధికారులు అప్రమత్తం చేశారు. వ్యవసాయ కూలీలు, పశువుల కాపర్లు అడవీ ప్రాంతంలోకి వెళ్లవద్దని సూచించారు. పులిని గుర్తించేందుకు ట్రాకింగ్ కెమెరాలను సైతం ఏర్పాటు చేసినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. పులికి ఎలాంటి హానీ తలపెట్టవద్దని గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.